




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
మంగళవారం 3 జూన్ 2025







# పదవికి వన్నె తెస్తా..

## ప్రత్యేక ప్రణాళికలతో రైతుల సంక్షేమానికి కృషి

## డిసిఎంఎస్ చైర్మన్‌గా శ్యామల కాశిరెడ్డి నూతన బాధ్యతలు

## అభినందనలు తెలిపిన ఎమ్మెల్యేలు ఉగ్ర, ఇంటూరి, నేతలు, అధికారులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్‌గా శ్యామల కాశిరెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఒంగోలులోని డీసీఎంఎస్ కార్యాలయంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుల సమక్షంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాశిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రైతుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకుని, వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనకు పదవి



కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులకు, శాసనసభ్యులకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కలు ఉద్యమంలా నాటాలి

## 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి గోపాలకృష్ణ అధికారులకు ఆదేశం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 5న జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, ఎంపిడిఓలను, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్‌లు, డిఎల్.డి.ఓలు, డిఎల్పీఓలు, ఈఓఆర్‌డిలు, తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జి.ఎస్.డబ్ల్యూ.ఎస్, ఉపాధి పనుల పురోగతి, హౌసింగ్ పురోగతి, ఈనెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమంపై యోగాంధ్ర క్యాంపెయిన్ తదితర అంశాలపై సమీక్షించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, అందుకనుగుణంగా ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు కార్యాచరణ ప్రణాళికలు రుపొందించాల న్నారు. 2029 సంవత్సరం నాటికి రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతంకు పెంచాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 5 నుండి నవంబర్ వరకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఎఫ్ఓ సోషల్ పారెస్ట్ రాజశేఖర్, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, డ్వామా పిడి జోసెఫ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకరరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వరరావు, తదితర అధికారులు పాల్గొనగా, క్షేత్రస్థాయి నుంచి మునిసిపల్ కమిషనర్లు, డిఎల్.డి.ఓలు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో రేషన్ పంపిణీ చేయాలి

## మాజీ ఎమ్మెల్సీ, బిజెపి నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల, మేజర్‌న్యూస్: పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతున్నాయని రేషన్ మాఫియా విచ్చలవిడిగా నడుస్తుందని పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు భాజపా కార్యకర్తలు నడుం బిగించాలని మాజీ ఎమ్మెల్సీ, భారతీయ జనతా పార్టీ నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని పటేల్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బిజెపి జిల్లా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు. బాపట్ల జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన బిజెపి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను కూడా ఏర్పాటు చేస్తామని, జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉండే దండమూడి బంగారుబాబును జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం సంతోషనీయమన్నారు. గత ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాహనాల



ద్వారా రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని నిలుపుదల చేసి కూటమి ప్రభుత్వంలో షాపుల ద్వారానే రేషన్ బియ్యం పంపిణీని ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారని, అయితే బియ్యం పేదలకు ఇవ్వకుండా డబ్బులు ఇస్తూ అడ్డదారిలో కొనుగోలు చేస్తూ మాఫియాను నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్, జిల్లా అధ్యక్షులు కొండమూడి బంగారు బాబు, జోనల్ ఇంచార్జ్ సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్, మువ్వల వెంకటరమణ రావు, రేపాక మంగతాయారు, బ్రహ్మాండం బాల నారాయణ, సుగుణ గణేష్ బాబు, రాంపల్లి జగన్నాథ శాస్త్రి, కొండారెడ్డి అనిల్, శ్రీనివాసరాజు, బాబు నాగేంద్ర, కొట్రా రామకృష్ణ, తోటకూర శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

పాత సింగరాయకొండలో ఈనెల 6వ తేదీ నుంచి 16 వరకు జరగనున్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సోమవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## అక్రమంగా మట్టి తవ్వకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి




వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: మండలంలోని పెరవలి గ్రామంలో డొంకను త్రవ్వి అక్రమంగా మట్టి తవ్వకాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సోమవారం గ్రీవెన్స్ లో పెరవలి గ్రామానికి చెందిన బండారు. సూర్యనారాయణ(సూరిబాబు)తహసిల్దారుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ గ్రామంలో 2022 సం.లో రైతులకు ప్రయోజనకరంగా ఉన్న డొంకను త్రవ్వి అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపారని ఇందుమూలంగా రైతులకు పలు ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. అదేవిధంగా వాల్టా చట్టాన్ని అతిక్రమించి డొంక కు ఇరువైపులా ఉన్న చెట్లను నరికించారని వీటి పై విచారణ చేసి అక్రమ మట్టి తవ్వకాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవి ధంగా సోమవారం తహ సిల్దార్‌కు గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులు అందాయి.

## ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు అభినందనలు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన మాజీ మంత్రి కేఎస్ జవహర్ కు వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ ద్వారా దళితులకు సముచిత న్యాయం అందించే విధంగా పని చేయాలని అదేవిధంగా ఎస్సీ కమిషన్ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆయనతోపాటు పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

## భట్టిప్రోలు నూతన రిజిస్ట్రార్‌గా కె.లాబాన్



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నూతన రిజిస్ట్రార్ గా కె.లాబాన్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన గుంటూరు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుండి ఇక్కడకు పదోన్నతి పై వచ్చి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసిన కే రాధాకృష్ణ మే 31వ తేదీన పదవీ విరమణ చేసిన నేపథ్యంలో ఇక్కడ ఖాళీ ఏర్పడింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన లాబాన్ ను కార్యాలయ సిబ్బంది సాదరంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో పాటు దస్తావేజులేఖర్లు కూడా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన యార్డు డైరెక్టర్



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు పాలక వర్గ డైరెక్టరుగా నియమితులైన భట్టిప్రోలు కు చెందిన షేక్ జమీలా,ఆమె భర్త ఇంతియాజ్ లు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో సోమవారం వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ను గుంటూరులో ని క్యాంపు కార్యాలయంలో కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పని చేస్తున్న ఇంతియాజ్ భార్యకు అవకాశం కల్పించి, కార్యకర్తను గుర్తించినట్లయిందని,వేమూరు నియోజకవర్గం నుండి ముస్లిం మైనారిటీ వర్గాల నుండి షేక్ జమీలాఇంతియాజ్ ను ఎంపిక చేయటం ఆవర్గాలకు తెలుగుదేశం పార్టీ ఇచ్చే గౌరవమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబును కలసినవారిలో డొక్కు శ్రీనివాసరావు తదితరులున్నారు.

# పామూరులో పువ్వాడి లక్ష్మయ్య అపార్టుమెంట్ ప్రారంభం



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి నివాస అవసరాలను తీర్చే దిశగా మరో కొత్త అపార్ట్మెంట్ ప్రారంభమైంది. టిడిపి నాయకుడు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) నిర్మించిన పువ్వాడి లక్ష్మయ్య అపార్ట్మెంట్ ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఇలాంటి ప్రైవేట్ నిర్మాణాలు కొలమానం కావాలన్నారు. మధ్య తరగతి వాడికి మెరుగైన నివాసం అందించాలన్న మంచి ఉద్దేశంతో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ అభినందనీయం అన్నారు. బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇది నేడు ప్రారంభమైన నిర్మాణం కాదని ఇది నా 20 ఏళ్ల నిర్మాణ అనుభవానికి మానస పుత్రిక పామూరులో సాధారణ ప్రజలకు నాణ్యమైన నివాసం అందించాలన్న ఆశయంతో ఈ అపార్ట్ మెంట్ నిర్మించడం జరిగిందన్నారు. అపార్ట్మెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, పువ్వాడి వెంకట లక్ష్మమ్మ, పువ్వాడి రామారావు, బొల్లా నరసింహారావు, గుంటుపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల బకాయిలు విడుదల చేయాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: ఉపాధి కూలీల కు గత 8 వారాలు గా నిలిచిపోయిన వేతనాలు వెంటనే విడుదల చేయాలని వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్య క్షులు బి. ఆగస్టీన్ ప్రభుత్వాన్ని డిమా ండ్ చేసారు. సోమవారం అయన వేమూరు మండలం చావలి లో ఉపాధి పని ప్రదేశాలలో పర్యటిం చి ఉపాధి కార్మికుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా కూలీలు పలు సమస్య లు తమ దృష్టి కి తెచ్చారన్నారు. అగస్టీన్ మాట్లాడుతూ యోగా తో కడుపు నిండదని,యోగపేరుతో హడావిడి చేస్తున్నారని వేతనాలు విడుదల చేస్తే కడుపు నిండితుందని. వెంటనే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ప్రతి కుటుంబానికి100 రోజులు ఉపాధి పని కల్పించాల్సి ఉండగా రెండు,మూడు వారాలకు మించి పని ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కి గత సం. కంటే నిధులు తగ్గించిందని విమర్శించారు. మేట్ల కు పారితోషకం పునరుద్దరించాలని,పనిలో గాయాలు అయితే కనీసం మెడికల్ కిట్స్ కూడా ఇవ్వడం లేదని,పలుగు,పార,టేపు లాంటి పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేసారు. తక్షణం ఉపాధి కూలీల వేతనాలు విడుదల చేయకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు ఉపాధి కూలీలు ఉన్నారు.

## విద్యుత్తు అదనపు ఛార్జీలు తొలగించండి



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండలంలోని సూరేపల్లి శివారు తాతావారిపాలెం గ్రామానికి చెందిన పడమట వెంకటేశ్వర రావు సోమవారం విద్యుత్ అధికారుల తీరుతె న్నులపై తహసిల్దారు యం శ్రీనివాసరావు కు"స్పందన" కార్యక్రమం సందర్భంగా అర్జీని దాఖలు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కోనేటిపురం గ్రామపంచాయతీ ఏరియా లో తనకు సంబం ధించిన విద్యుత్ కనెక్షన్ ను ఉన్నతాధికారులు తొలగించారన్నారు. ఆ మీటరుకు సంబంధించి తాను ఎటువంటి బకాయి లేకపోయినప్పటికీ వేమవరం గ్రామం లోని వేరే మీటర్ కు సంబంధించిన బకాయిని,అక్టోబర్ 2024 వ సంవత్సరంలో రూ 18,733 లు తన మీటరుకు కలపటం జరిగిందని,ఈ నేపథ్యంలో బకాయి ఉన్నదని తన సర్వీసును నిలుపుదల చేశార న్నారు. ఆఅమౌంట్ కడితే సర్వీస్ ను పునరు ద్ధరిస్తా మని తెలిపారని పేర్కొన్నారు. తాను ఎటు వంటి బకాయి లేనని లేకపోయినప్పటికీ తన సర్వీ సును నిలుపుదల చేయటం సరికాద న్నారు. ఈ విషయాన్ని రేపల్లె ఏడి కార్యాలయంలో తెలిపిన మీదట,భట్టిప్రోలు విద్యుత్ సబ్ స్టేషన్ కు తెలిపి,బకాయిని తొలగించమని చెప్పారన్నారు. అయినప్పటికి ఎటువంటి చర్యలు గైకొనక పోవడంతో,ఈ విషయంపై గత మార్చి 10వ తేదీన,మే 5వ తేదీన అర్జీలను “స్పందన” కార్యక్రమంలో ఇవ్వడం జరిగిందన్నారు. దీనిపై అధికారులు స్పందించి చర్యలు గైకొని తనకు న్యాయం చేయాలని వెంకటేశ్వరరావు కోరారు. ఇక్కడ తనకు న్యాయం జరగని పక్షంలో ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్పందన కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ వెంకటరమణ ఉన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ‘మీకోసం’



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. మండలంలో ఉండే ప్రజలు ప్రజా సమస్యలపై మీకోసం అర్జీలు సమర్పించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మండల తహసిల్దార్ కె.కిషోర్ కుమార్ తెలియజేశారు. మీ కోసం కార్యక్రమం ప్రతి సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని సోమవారం 6 అర్జీలు వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి బి.చంద్రశేఖర్, మహిళా శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ కృష్ణవేణి, హౌసింగ్ సిఓ శ్రీదేవి, మండల ఎలక్ట్రికల్ ఏఈ హనుమాన్ నాయక్, అగ్రికల్చర్ ఏఇఓ దేవేందర్ గౌడ్ పాల్గొన్నారు.



## యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు

రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి మనిషికి యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని యోగ మాస్టర్ వి పోలయ్య అన్నారు. సోమవారం శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఉన్నత విద్యా శాఖ అధికారి ఉత్తర్వు లను అనుసరించి జూన్ 21 వతేదీ న జరుపబడు అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా కళాశాలలో యోగ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు . ఈ యోగా ట్రైనింగ్ కార్యక్రమానికి యోగా మాస్టర్ వి పోలయ్య విద్యార్థులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా పోలయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉదయం సాయంత్రం యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. టి. సి రవి చంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే యోగ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీ సీ ఆఫీసర్ కె బాలగురవయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎమ్. దాసు, రసాయన శాస్త్ర విభాగాధిపతి బి. కోటేశ్వరరావు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ యాక్షన్ ప్లాన్ తయారు చేయండి



రేపల్లె, మేజర్‌న్యూస్: రానున్న ఖరీఫ్ సీజన్ కు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని రైతులకు అందుబాటులో ఉండాలన రేపల్లె మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయ బాబు సూచించారు . సోమవారం స్థానిక కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2025కి సంబంధించి యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాల్సిందిగా గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ అందించారు. అలానే కృష్ణ డెల్టా ద్వారా ఖరీఫ్ పంట సాగుకు నీరు విడుదల చేయుచున్నారు కావున గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ మీ గ్రామంలోని రైతులందరికీ తెలియ పరచి ఖరీఫ్ సాగుకు రైతులందరూ ముందుగా సిద్ధపడా లని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేపల్లె మండలం లోని గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# బాలల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకే వేసవి శిబిరాలు

దర్శి, మేజర్‌న్యూస్: బాలబాలికల్లోని సృజనాత్మకతను వెలికి తీసి చదువులతోపాటు సమాజం పట్ల బాధ్యత శాస్త్రీయ భావాలు వారిలో పెంపొందించేందుకు వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. స్థానిక సుందరయ్య భవన్ లో గత మూడు రోజులుగా బాల బాలికలకు జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది . ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవుల్లో టీవీలు ఫోన్లకు పరిమితమై లోక జ్ఞానాన్ని విస్మరిస్తున్నారని అన్నారు. చదువుతోపాటు సంస్కారం, దేశభక్తి,



సామాజిక స్పృహ, శాస్త్రీయ భావాలు విద్యాసంస్థల్లో వారికి అందుబాటులో ఉండటం లేదని అన్నారు. శాస్త్రీయ భాగాల వైపు మరలటం లాంటి అనేక అంశాలు వారికి ప్రత్యేకంగా బోధించాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అందుకు ఈ వేసవి శిక్షణ శిబిరాలు దోహదపడతాయని తెలిపారు. రాబోయే కాలంలో ప్రతినెల రెండు రోజుల పాటు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నామని, తల్లిదండ్రులు అభ్యుదయ కాముకులు వీటిని ప్రోత్సహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. 3 రోజులుగా పాటలు పాడి, నేర్పించిన ప్రజానాట్యమండలి నాయకులు ఉప్పు మోహనరావుని బాలోత్సవం నాయకులు శిక్షణ పొందిన బాల బాలికలు శాలువకప్పి , పూలమాలతో ఘనంగా సత్కరించారు. గత 3రోజులుగా బాల బాలికలు 9 అంశాలపై శిక్షణ ఇచ్చామని ముగింపుగా పిల్లలతో ఉత్సాహంగా ఉల్లాసంగా నృత్యాలు, పాటలు, భరతనాట్యం చేయడం జరిగిందని దరిశి చిల్డ్రన్ క్లబ్ నిర్వాహకులు కె.వి పిచ్చయ్య తెలిపారు. పిల్లలను బాలోత్సవానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు నిర్వాకులు ఆదినారాయణ, నాగేశ్వరరావు లక్ష్మీ, రమా ధన్యవాదాలు తెలియజేశారు.



## కుచ్చెర్లపాడులో అంబేద్కర్ విగ్రహ వార్షికోత్సవం

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండలంలోని కుచ్చళ్లపాడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట 18వ వార్షికోత్సవాన్ని జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆపరేషన్స్ సింధుర్ లో ప్రాణాలు కోల్పోయిన మురళి నాయక్ మృతి పట్ల మౌనం పాటించారు.భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాల అయినప్పటికీ అంబేద్కర్ కలలుగన్న కుల నిర్మూలన, రాజ్యాంగ విలువలతో కూడిన స్వేచ్ఛ లభించడం లేదన్నారు. ప్రస్తుతం భారతదేశంలో కులతత్వం మతతత్వం పెట్రేగిపోతున్నాయని విస్మయ వ్యక్తం చేశారు. భారతదేశంలో భారత రాజ్యాంగం సక్రమంగా అమలు చేసేందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జై భీమ్ యూత్ అధ్యక్షులు బూరుగడ్డ పృథ్వీరాజ్,కొండపూడి సునీల్ కుమార్, వేణు, సుధాకర్,వర్ధన్, యాకోబు,సంగతులు మహిళలు పాల్గొన్నారు.



## వేణుగోపాల్ స్వామి కౌలు భూములకు వేలం

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాళ్లూరు గ్రామంలో ఉన్న వేణుగోపాల్ స్వామి దేవస్థాన భూములు కౌలుకు సాగు చేసుకొనుటకు సోమవారం దేవస్థానం ఆవరణలో వేలం పాటను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. జె.పంగులూరు గ్రూపు దేవస్థాన ఈఓ యూ.శ్రీనివాస రావు (వాసు బాబు) సమక్షంలో వేలం పాటను నిర్వహించారు. సర్వే నంబర్ 641-2లో 12 ఏకరాల సాగుకు కౌలు పాటను నిర్వహించగా 35 మంది రైతులు పాల్గొన్నారు. అందులో కొత్త పాలెం గ్రామానికి చెందిన కైపు రామకోటి రెడ్డి రూ.1.75 లక్షలకు పాటలో అధిక మొత్తం లో స్వంతం చేసుకున్నారు. మూడేళ్ల గాను వేలం పాట నిర్వహించినట్లు అందులో ప్రతి సంవత్సరం రూ. 1.75 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని ఈఓ వాను బాబు తెలి పారు. గతంలో రూ.60వేలు మాత్రమే ఉన్న కౌలు ఒక్క సారిగా రూ.1.75 లక్షలు పలకటంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఖరీఫ్ సాగుకు ముందే భూసార పరీక్షలు చేయించుకోవాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సాగుకుముందే భూసార పరీక్షలు చేయించుకోవాకని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం నోడల్ ఆఫీసర్ టీ.మానస తెలిపారు. మండలంలోని మంగినిపూడి, భూమనపల్లి గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రీ-ఖరీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సాగులో రైతులు శాస్త్రవేత్తల సలహాలతో సన్నదమవాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి వారికి చేయూత అందించే వివిధ రకాల పథకాల గురించి వివరించారు మండల వ్యవసాయ అధికారి యన్.లక్ష్మి నారాయణ మాట్లాడుతూఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యే రైతులు ముందుగా వారి వారి పొలాలను లోదుక్కులు చేపట్టాలని తద్వారా భూమి నుండి ఆశించే వేరుకుళ్ళు తెగుళ్ళల నుండి పంటలు రక్షించుకోవచ్చునని తెలిపారు. అనంతరం కోరమండల్ వారు వ్యవసాయంలో డ్రోన్ యంత్రం యొక్క ప్రాముఖ్యతను రైతులకు ప్రత్యకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఆర్.వెంకటయ్య, విఆర్ఓ చిన్నగాలెయ్య, విఏఏ రాధికా, బి.విక్రాంత్ ఎంఐఓ, వివిధ అనుబంధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## సిసిఆర్‌సి కార్డులపై సిబ్బందికి అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: సంయుక్త కలెక్టర్ ఆదేశాలు అనుసరించి పంట సాగు హక్కుదారు పత్రాలపై సిసిఆర్‌సి కార్డులు మండల స్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో గ్రామ స్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి, అధ్యక్షత న రెవెన్యూ అధికారులకు, గ్రామ సహాయకులకు పలు సూచనలు ఇచ్చారు. పంట సాగుచేసే భూ యజమానులకు సమానంగా కౌలు రైతులకు కూడా ప్రభుత్వం అందించే సబ్సిడీ ఫలాలు అనగా అన్నదాత సుఖీభవ, పంటల బీమా, ఇన్పుట్ సబ్సిడీ మొదలైన పథకాలను అందించడమేనని తెలియజేశారు. ముందుగా గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పెద్ద ఎత్తున రైతుల్లో సిసిఆర్‌సి కార్డులు ఇస్తున్నట్లు ప్రచారం చేయాలని తెలిపారు. సిసిఆర్‌సి కార్డులు గురించి కౌలు రైతులకు అవగాహన కల్పించి ప్రభుత్వ ఉద్దేశాల ప్రకారం వారికి సకాలంలో పంట రుణాలు ఇప్పించేలా చేయాలని కోరారు. దోర్నాల మండలానికి 962 కార్డులు చేయాలని లక్ష్యం నిర్దేశింపబడినట్లు తెలిపారు. రైతు సోదరులు ఈ కౌలు కార్డులు పొంది సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి మండల తహసీల్దార్ కిన్నెర శాంతి, మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ అధికారులుకు అవగాహన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అధ్యక్షతన గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు పంట సాగు హక్కు పత్రంపై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగినది. ఈ సమావేశంలో తహసిల్దారు ఎన్.వాసు పంట సాగుదారు హక్కు చట్టం 2019 గురించి వివరించారు. ప్రతి కౌలు రైతు ఖచ్చితంగా తమ భూమి యజమానిని ఒప్పించుకొని, సిసిఆర్‌సి కార్డు పొందవలేనని తెలిపారు. భూ యజమాని కౌలుకు ఇవ్వడం వలన ఎటువంటి హక్కులు భంగం కలుగవని.. మరియు కౌలు రైతుకు వారు సాగుచేసిన పంట మీద మాత్రమే హక్కు ఉంటుందని తెలిపారు. పంట సాగుదారు హక్కు చట్టం సెక్షన్ 3(3) ప్రకారం సిసిఆర్‌సి కార్డు కాల పరిమితి 11 నెలలు మాత్రమే ఉంటుందని తెలిపారు 11 నెలల తర్వాత యజమాని గతంలో సాగు చేసిన కౌలు రైతులకు లేక కొత్త కౌలు దారుల రైతులకు ఒప్పందం చేసుకొనవచ్చని తెలియపరిచారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి ఎన్. రంగాకృష్ణ మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డు పొందిన కౌలు రైతులు, ఈ పార్ట్‌నా ను కౌలు రైతు పేరు మీద చేసుకొనవచ్చని తెలిపారు. పంట నష్టపరిహారం పొందుటకు లేక ప్రభుత్వం వారి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకొనుటకు వీలుగా ఉంటుందని వివరించారు.. ప్రతి కౌలు రైతు కూడా ఖచ్చితంగా సిసిఆర్‌సి కార్డు పొందవలనని అందుకుగాను ఆర్‌కెఎస్ సిబ్బందికి సూచనలు తెలియపరిచారు.

## నల్లమడుగులలో ప్రత్యేక ఆధార్ కేంద్రం ముగింపు


సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లమడుగుల ఎస్టీకాలనీలో నివాసముంటున్న పలు కుటుంబాలకు గతంలో జననధ్రువీకరణ పత్రాలు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత టిడిపి నాయకులు, ప్రముఖ ఆర్‌యంపి వైద్యులు డాక్టర్ షేక్ అక్బర్, గ్రామ టిడిపి అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు పలువురు నాయకులు విషయాన్ని మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి తీసుకురావడంతో వెంటనే ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సుమారు 70మంది వరకు జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయించారు. అనంతరం నల్లమడుగుల ఎస్టీ కాలనీలో ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయించి జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరైన వారందరికీ ఆధార్ నమోదు చేశారు. ఈ సందర్భంగా సోమవారం ప్రత్యేక ఆధార్ కేంద్రం ముగింపు సందర్భంగా ఆధార్ నమోదుకు విశేషంగా కృషిచేసిన డిజిటల్ అసిస్టెంట్ మమతను స్థానికులు డాక్టర్ అక్బర్, నాయకుల సమక్షంలో సత్కరించి కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## నూతన ఎస్ఐగా వెంకటేశ్వరనాయక్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సి.ఎస్.పురం పోలీసుస్టేషన్ ఎస్ఐగా యం.వెంకటేశ్వరనాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సి.ఎస్.పురం ఎస్ఐగా పనిచేస్తున్న ఆర్.సుమన్ సెలవుమీద ఉండటంతో ఒంగోలు ఒకటవ పట్టణ ఎస్ఐగా పనిచేస్తూ సిఎస్ పురం పోలీసు స్టేషనుకు బదిలీకాగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. స్థానిక పోలీసు సిబ్బంది ఎస్ఐగా భాద్యతలు చేపట్టిన వెంకటేశ్వరనాయక్ ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని అదేవిధంగా ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేకదృష్టి పెడతానని ప్రజలు సహకరించాలని ఎస్ఐ వెంకటేశ్వరనాయక్ అన్నారు.

## దొనకొండలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: మార్కాపురం పట్టణం నందు జరుగుతున్న కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశాలకు అతిథిగా విచ్చేసిన ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు రీజనల్ చైర్మన్ సురేష్ రెడ్డికి దొనకొండ మండల బిజెపి మాజీ మండల అధ్యక్షులు రొడ్డా వెంకట్రావు భారతీయ జనతా పార్టీ యువమోర్చా నాయకులు బత్తుల శ్రీనివాసరావులు కలిసి దొనకొండలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలని కోరారు బస్టాండు లేక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని డిపో లేక బస్ నిలుపుకోవడం కోసం రైల్వే ప్రాంగణంలో లేక ఏదో ఒక చెట్టు కింద నిలుపుకోవలసి వస్తుందని ఆయనకు వివరించారు. పొదిలి డిపో నుంచి దొనకొండకు బస్సులు తిరుగుతున్నప్పటికీ బస్టాండ్ లేకపోవడంతో ప్రజలకి బస్సు ఎప్పుడు ఎక్కడ ఆగుతుందో తెలియకఇబ్బంది పడుతున్నారని తెలిపారు. స్పందించిన ఆయన సంబంధిత డిపో మేనేజర్‌తో మాట్లాడతానని తెలిపారు.

## సబ్ డివిజన్ పరిధిలో 30వ పోలీసు యాక్ట్ అమలు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి సబ్ డివిజన్ పరిధిలో 30వ పోలీస్ శాఖ అమలు చేస్తున్నట్లు డి.ఎస్.పి లక్ష్మీనారాయణ తెలిపారు. దర్శి ముండ్లమూరు తాళ్లూరు కురిచేడు దొనకొండ పొదిలి మర్రి పూడి కొనక లమెట్ల త్రిపురాంతకం తర్లపాడు మండలంలో 30వ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని డిఎస్పీ తెలిపారు జూన్ ఒకటో తేదీ నుండి 30వ తేదీ వరకు 30అమలులో ఉంటుందని డిఎస్పీ తెలిపారు. డి.ఎస్.పి ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని డిఎస్పి తెలిపారు చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టపైన చర్యలు తీసుకుంటానని డిఎస్పి లక్ష్మీనారాయణ హెచ్చరించారు.

# ప్రతి అర్జీదారునికి భరోసా ఇవ్వాలి: కలెక్టర్ వెంకటమురళి

బాపట్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్: పీజీ ఆర్ఎస్ పై అధికారులు ఆడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతిపత్రాల రూపంలో కలెక్టర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 142 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటికి జిల్లా కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటికి పరిశీలన, మరికొన్నింటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి, అధికారులు వాటిని పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. సమస్య పరిష్కారమైతే అర్జీదారులకు లిఖిత పూర్వకంగా



ధృవీకరణ పత్రాలను ఇవ్వాల న్నారు. తెలుగు భాషలోనే వాటిని జారీ చేయాలన్నారు. పరిష్కారమైన వాటిని నిబంధన ప్రకారం ఫోటోలతో అప్లోడ్ చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాల లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. ఈనెల 7వ తేదీ వరకు క్విజ్, వక్తృత్వ, తదితరమైన 15 రకాల పోటీలు నిర్వహించాలన్నారు. 9వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జిల్లా స్థాయిలో కళాశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించాలన్నారు. విజేతలైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలు జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు. నెల రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు జిల్లాలో ఉంటాయన్నారు. అదే క్రమంలో మలేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా మని వివరించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు చైతన్యవంతులు కావా లన్నారు. ప్రస్తుతం కోవిడ్ కేసులు బాపట్ల జిల్లాలో నమోదు కాలేదన్నారు. అయిన ప్పటికీ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పువ్వాడి వెంకటేశ్వర్లు నిబద్ధతకు నిదర్శనం: ఎమ్మెల్యే ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీకి పువ్వాడి వెంకటేశ్వర్లు నిరంతరంగా సేవలందిస్తున్నారని, ఆయన నిబద్ధత పార్టీ కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తుందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పువ్వాడి లక్ష్మయ్య అపార్ట్మెంట్ ఫస్ట్ ఫ్లోర్‌లో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు నూతన గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పువ్వాడి వెంకటేశ్వర్లు దంపతులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ పార్టీకి అంకితంగా పనిచేసే నేతలే నిజమైన బలంలా నిలుస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు నిరంతరం కార్యకర్తల మధ్య ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. గృహప్రవేశ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షుడు ఏలూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, బొల్లా నరసింహారావు, గుంటుపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ని కలసిన ఎరిక్షన్‌బాబు




పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన కె.ఎస్.జవహర్‌ని విజయవాడలోని మామిళ్లపల్లి కళావేదికలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి, గద్దె మల్లయ్య, పుచ్చకాయల సాంబశివరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డికి శుభాకాంక్షలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్‌గా ఎన్నికై పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శ్యామల కాశీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు కాశి రెడ్డి మరెన్నో పదవులను అందుకోవాలని జిల్లా ప్రజలందరికీ సేవ చేసి ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చీకటి వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతాం: ఎస్పీ తుషార్ డూడి

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలను చట్టపరిధిలో విచారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారులు వినతులను జిల్లా ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని చట్టపరిధిలో విచారించి పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. భూవివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్థి తగాదాలు, ఆర్థిక లావాదేవీలకు సంబందించిన మోసాలు ఇతర పలు సమస్యలపై వచ్చిన 44 అర్జీల పై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఫిర్యాది దారులు ఇచ్చిన అర్జీలపై తక్షణమే విచారణ చేపట్టాలని ఆదేశించారు. వాటి పూర్వాపరాలను క్షుణ్ణంగా తెలుసుకొని చట్టపరిధిలో పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీల పరిష్కరానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ యు.శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల బదిలీల్లో నిబంధనలు పాటించాలి

అద్దంకి మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల బదిలీల్లో స్పౌజ్ నిబంధన అమలు పటిష్టపరచాలి - ఏపీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యాయుల బదిలీల్లో ప్రభుత్వం ప్రవేశ పెట్టన స్పౌజ్ నిబంధన కచ్చితంగా అమలు చేయాలని ఏపీ నాన్ స్పౌజ్ ఎంప్లాయి టీచర్స్అసోసియేషన్ నేతలు అన్నారు. ఆమేరకు ఉమ్మడి ప్రకాశం జిల్లా డీఈఓ ఏ. కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందించారు. స్పౌజ్ నిబంధనల మేరకు వారి జీవిత భాగస్వామి సమీపంలోని ప్రదేశాన్ని మాత్రమే ఎంచుకోవాలన్న నిబంధన అమలు చేయాలన్నారు. బదిలీ ల్లో పారదర్శకత పాటించాలంటే ప్రభుత్వ నిబంధనలు పటిష్ట పరచాలని కోరారు. జీవో నిబంధనలు కఠినంగా అమలు చేయటానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వినతి పత్రాన్ని అందించారు. స్పౌజ్ పెట్టినటువంటి టీచర్స్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని భిన్నంగా వ్యవహరించిన వారిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని డీఈఓ హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమేపల్లి హనుమంతరావు, గౌరవ అధ్యక్షురాలు మాధవి, జిల్లా నాయకులు కందుల గంగాధర్, చప్పిడి కేశవరావు, అమరా శ్రీనివాసరావు, దామా సుబ్బారావు, చప్పిడి శ్రీను, దామా వీరాంజనే యులు, ఆరే శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



## కనిగిరి ఆర్టీసీ డిపోని సందర్శించిన జోనల్ ఛైర్మన్

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి ఆర్టీసీ డిపోను సోమవారం ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపోలో ఉన్న వివిధ విభాగాలను పరిశీలించారు. అందులో భాగంగా గ్యారేజ్ ని సందర్శించి బస్సులు తిరిగే ప్రాంతంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు ప్రపోజల్ పంపిస్తే రవాణా శాఖ మంత్రి తో మాట్లాడి నిధులు వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. ప్రయాణికులకు, సిబ్బందికి అందిస్తున్న సౌకర్యాల గురించి ఆరాతీశారు.డిపో ప్రాంగణం పరిధి లోని పరిసరాల శుభ్రతను పరిశీలించారు.ప్రయాణికులతో ఆర్టిసి అందిస్తున్న సేవలను గురించి మాట్లాడి వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరిగింది. డిపో ప్రాంగణంలో ఉన్న మరుగుదొడ్లును పరిశీలించి స్వచ్ఛ భరత్ టాయిలెట్లకు మున్సిపాలిటీ నుండి వాటర్ వచ్చే విధంగా మున్సిపాలిటీ వారు చర్యలు తీసుకొనేవిధంగా చూస్తామన్నారు. డిపో అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రయాణికులకు నాణ్యమైన సేవలు అందిం చాలని, పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం డిపోలోని ఉద్యోగ సంఘాలు జోనల్ చైర్మన్‌ను గౌరవప్రదంగా కలిశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగంతో పాటు సిబ్బంది, కూటమి నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## వైసిపి నాయకుని కుమార్తె ఓణీల పంక్షన్‌లో కోన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం గణపవరం పంచాయతీ చిన్న పులుగువారిపాలెం గ్రామంలో వైసీపీ యువజన నాయకుడు పులుగు నాగరాజు రెడ్డి సోదరుడు కుమార్తెల ఓణీల ఫంక్షన్ లో మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో వైసిపి నాయకులు ఏడుకొండలు, డి.సీతారామిరెడ్డి, పందరబోయిన సుబ్బారావు, అక్కల శ్రీనివాసరెడ్డి,అట్ల నాగేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## సృజనా చౌదరికి ఏలూరి పుట్టినరోజు శుభాకాంక్షలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: బిజెపి రాష్ట్ర నాయకులు, విజయవాడ నగర పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు వై. సుజనా చౌదరి పుట్టినరోజు సందర్భంగా సోమవారం ఆయనను ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జనార్దన్‌ను పరామర్శించిన కోన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం కు చెందిన ప్రముఖ ఆక్వా వ్యాపారవేత్త చెన్నుపాటి జనార్ధన్ తండ్రి ఇటీవల స్వర్గస్తులయ్యారు .వారి కుటుంబాన్ని బాపట్ల మాజీ శాసనసభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి జనార్ధన్ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల కన్వీనర్ ఏడుకొండలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సీతారామిరెడ్డి నాయకులు నాగేశ్వరరెడ్డి సాగర్ బెనర్జీ,జయ భారత రెడ్డి, మనోహర్ ఇమ్రాన్ రామ రాజు మార్పు రత్నం బడుగు ప్రకాష్ తదితరులు ఉన్నారు.







# ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరం

## అవగాహన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్ :

జూన్ 5వ తేదీన పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం ప్లాస్టిక్ వాడకంపై జరుగు అనార్ధనాల అవగాహన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. ప్లాస్టిక్ కవర్లు వాడకుండా జనపనార సంచులు కానీ గుడ్డ సంచులు వాడాలని కాలుష్యం మండలి వారు ఉచితంగా పంపిణి చేస్తున్న జనపనార సంచులను ప్రదర్శించారు. అలాగే సింగిల్ ప్లాస్టిక్ వాడకం వలన నష్టాలు గురించి ప్రత్యామ్నాయ వస్తువులు వినియోగంపై పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**ఒంగోలు రైల్వే స్టేషన్‌లో....**

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఒంగోలు రైల్వే స్టేషన్ నందు జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ముందుగా ప్లాస్టిక్ వాడటం వలన కలిగే నష్టాలు గురించి నాలుగు రకాల కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా వాడకూడనివి, వాడవలసినవి వ్యర్థాలను రైల్వే స్టేషన్ ఒకటో నెంబర్ ప్లాటు ఫామ్ మీద ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీరు రాఘవ రెడ్డి, సిబ్బంది, రైల్వే శాఖ హెల్త్ ఇన్స్పెక్టర్ నంద కిషోర్, సిబ్బంది, ప్రొటెక్ట్ సంస్థ కార్యదర్శి శరణం చంద్ర రెడ్డి, ప్రయాణికులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఇంజనీర్ మాట్లాడుతూ భూతాపం పెరగటానికి ప్రధాన కారణం ప్లాస్టిక్ కవర్ అని ప్లాస్టిక్ కవర్ బదులు గుడ్డ సంచులు వాడాలని వాడాలని ప్రజలకు తెలియపరిచారు.

**టంగుటూరు టోల్ ప్లాజా వద్ద...**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం ఒంగోలు వారు సింహపురి ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్‌తో సమన్వయంతో ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే అనర్ధాలు, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై అవగాహనా సదస్సును టంగుటూరు టోల్ ప్లాజా వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరిచేత హరిత ప్రమాణం చేయించారు. తదనంతరం సింహపురి ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్ వారి ప్రాంగణంలో మొక్కలను నాటించారు. తరువాత జాతీయ రహదారి -16 వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాల డంప్‌లను సేకరించి టంగుటూరు గ్రామా వ్యర్థ నిర్వహణ కేంద్రం వద్ద అందచేశారు. ఈ కార్యక్రంలో పర్యావరణ ఇంజనీర్ జి. రాఘవ రెడ్డి, వీరభద్రచారి వాలంటీర్ ఎన్విరోనెంటల్ ఆర్గనైజషన్, కే.శివకుమార్, జయరాం అమరబాబు, ప్రాజెక్ట్ హెడ్స్, సింహపురి ఎక్స్‌ప్రెస్‌వే లిమిటెడ్, దేవి సిఫుడ్స్ సిబ్బంది, కాలుష్య నియంత్రణ మండలి సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 4 నుంచి శ్రీగిరి బ్రహ్మోత్సవాలు

## ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి



ఒంగోలు, మేజర్‌న్యూస్: మరో దివ్య తిరుమలగా పేరొందిన ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలను జూన్ 4 నుండి 8 వ తేదీ వరకు శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి వెల్లడించారు. శ్రీగిరిలో ఏర్పాటైన బ్రహ్మోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల వివరాలను తెలియ చేశారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీ సిద్దేశ్వరానంద భారతీస్వామి ఉత్తర పీఠాధిపతి శ్రీ దత్తేశ్వరానంద భారతీ స్వామి వారల దివ్య ఆశీస్సులతో పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం బ్రహ్మోత్సవాలు సంప్రదాయబద్ధంగా జరుగుతాయని పేర్కొన్నారు.

# ఎస్‌ఆర్‌కెవిఎం కిట్ల పంపిణీని ప్రారంభించిన డిఈవో కిరణ్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్‌కుమార్ సోమవారం నగరంలోని రాంనగర్ మున్సిపల్ హైస్కూల్లో గల సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్‌ను సందర్శించారు. స్టాక్ పాయింట్ నుండి పాఠశాలలకు ఎస్‌ఆర్‌కెవిఎం కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా పాఠశాలలకు ఎస్‌ఆర్‌కెవిఎం కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ కిరణ్ కుమార్‌తో పాటు సెక్టోరల్ అధికారులు సీఎంఓ కె సోనీ రూత్, ఎం. జాలరత్నం ఎంఐఎస్ అండ్ ప్లానింగ్, పి. నాగేంద్ర నాయక్, ఐఈ కోఆర్డినేటర్ కిషోర్ బాబు, ఒంగోలు ఎంఈఓ 1 పీ సరస్వతి ఒంగోలు ఎంఈఓ2, తదితరులు పాల్గొన్నారు.

## పిడిసిసి చైర్మన్ సీతారామయ్యను కలసిన నేతలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (పీడీసీసీ) చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యను సోమవారం దోర్నాల మండల తెదేపా నాయకులు రాష్ట్ర టి.ఎన్.టియు.సి ప్రధానకార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ మంజూరు, కడిమెట్ల శ్రీనివాసయాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణలపై ఉక్కుపాదం

## ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే కేసులు తప్పవు : డీఎస్పీ



పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రధాన రహదారిపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు అడ్డంకులు కలిగిస్తున్న వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. సోమవారం డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ సిబ్బందితో కలిసి ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహించి, అక్రమ షాపులను తొలగించారు. మమ్మీ డాడీ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు రోడ్డుపై ఉన్న కౌంటర్లు, స్టాల్లపై సీఐ భీమా నాయక్, ఎస్ఐ కిషోర్ బాబు, వెలిగండ్ల ఎస్ఐ కృష్ణ పావనిలతో కలిసి దాడులు నిర్వహించారు. ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్న వారిపై జరిమానాలు విధించి, పంచాయతీ సిబ్బంది సహకారంతో ఆక్రమణలు తొలగించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా రోడ్లను ఆక్రమిస్తే ఇకపై చర్యలు తప్పవని నేరుగా కేసులు పెడతాం అని డీఎస్పీ హెచ్చరించారు. ఈ తనిఖీలతో వ్యాపార వర్గాల్లో ఉలికిపాటు నెలకొంది. అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించడంతో ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

## బిజెపి రాష్ట్ర నాయకులు సృజనా చౌదరికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఏలూరి



మార్కాపురం, మేజర్ న్యూస్. బిజెపి రాష్ట్ర నాయకులు, విజయవాడ నగర పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు వై. సుజనా చౌదరి పుట్టినరోజు సందర్భంగా నేడు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసిన ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.

# ఉద్యోగ విరమణ రోజే లక్ష విరాళం

## విశ్రాంతి ఫైర్ ఆఫీసర్ పిచ్చయ్యచౌదరి దాతృత్వం

## కరవాది ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి లక్ష రూపాయలు అందజేత



ఒంగోలు, మేజర్‌న్యూస్ :

ఉద్యోగ పదవీ విరమణ రోజే ఆ అధికారి తన సేవా గుణాన్ని మరో సారి చాటారు. కరవాది ప్రభుత్వ ఆసుప్రతి అభివృద్ధికి లక్ష రూపాయాలను అందజేసి దాతృత్వాన్ని చాటారు. అగ్నిమాపక శాఖలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌గా ఉన్న దివి పిచ్చియ్య చౌదరి గత ఆదివారం ఒంగోలు నగరంలో ఐఎంఏ హాల్లో ఆదివారం ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది. కరవాది పరిధిలోని సొంతూరు గ్రామానికి చెందిన పిచ్చయ్య చౌదరి ఉద్యోగ విరమణ రోజు కరవాది ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి లక్ష విరాళం అందజేశారు. ఈ నగదును వైద్యశాల డాక్టర్ సుందర్ ప్రసాద్‌కు అందజేసి తనలో ఉన్న సేవా గుణాన్ని మరో సారి చాటారు. ఈ సందర్భంగా డా. సుందర్ ప్రసాద్, ఆసుపత్రి వైద్య సిబ్బందికి దాత పిచ్చయ్యకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉద్యోగ విరమణ రోజు వెళ్లి పుష్ప గుచ్చాలు అందజేసి సన్మానించారు. పిచ్చయ్య ఇచ్చిన లక్ష రూపాయాలతో ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి ఖర్చు పెడతామని వైద్యులు సుందర్ ప్రసాద్ తెలియజేశారు.

# ఇళ్ల స్థలాల కోసం సిపిఐ ధర్నా

పామూరు, మేజర్‌న్యూస్: అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మౌలాలి డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర సమితి ఆహ్వానంతో సోమవారం పామూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఎన్నికల సమయంలో హామీగా చెప్పిన సూపర్ సిక్స్ అమలు చేయాలన్నారు. సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ మాట్లాడుతూ 11 నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా అమలు చేయని ప్రభుత్వం పేదల ఆకాంక్షలకు చెడ్డ ఉదాహరణగా మారిందన్నారు. ధర్నా అనంతరం తహసీల్దార్ బివి రమణారావుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలపర్తి మస్తాన్ రావు, వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు నిర్వహించాలి

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ మదన వేణు గోపాలస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, శుభ్రత, విద్యుత్, ట్రాఫిక్, వైద్య ఏర్పాట్లపై అధికారులు



పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాల న్నారు. ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. పట్టణంలో జరగనున్న బ్రహ్మోత్సవాలు అందరికి గుర్తుండిపోయేలా ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, దేవాదాయ శాఖ ఈవో గిరిరాజు నరసింహ బాబు, మేజర్ పంచాయతీ కార్యదర్శి అరవింద రెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), గుంటుపల్లి శ్రీనివాసులు, పందిటి హరీష్, ఆకుపటి వెంకటేష్, బైరెడ్డి జయరామిరెడ్డి, షేక్ హాజీ గౌస్, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, కొండిశెట్టి రమణయ్య, పాలపర్తి రమణయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## విలువలతో కూడిన విద్య అవసరం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పురపాలక పరిధిలోని శాఖ గ్రంధాలయం ఆధ్వర్యంలో ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు జరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతులను సోమవారం గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువు కేవలం ఉద్యోగం కోసం కాకుండా విజ్ఞానంతో పాటు వివేకాన్ని అందించేలా ఉండాలి చదువుతోపాటు చక్కని క్రమశిక్షణను అలవర్చుకొని ముఖ్యంగా తల్లిదండ్రులు గురువుల పట్ల వినయ విధేయతలతో ఒదిగి ఉన్నప్పుడే భవిష్యత్తులో గొప్పవారుగా తయారవుతారు విద్యార్థిని విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని అనుకున్న ఆశయాలను ఆశలను సాధించిబావి తరాలవారికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు యన్.ప్రసన్న కుమారి, విశ్రాంత ఉపాధ్యాయులు బి.రామిరెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య, తెలుగు ఉపాధ్యాయులు అలిశెట్టి బాల వెంకటేశ్వర్లు, యువ ప్రగతి పథంసంస్థ వ్యవస్థాపకులు ఎస్‌డి ఫరూఖ్, నిత్య సాయి తదితరులు పాల్గొన్నారు.

## పోతలపాడులో డిఎల్‌పిఓ భాస్కర్‌రెడ్డి తనిఖీ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోనిపోతలపాడు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని డియల్పిఓ భాస్కర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం అయ్యాయని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించినట్లు భాస్కర్ రెడ్డి వెల్లడించారు. పంచాయతీలో దేనికి ఎంత ఖర్చు పెట్టారో రికార్డులను పరిశీలించి దానికి సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందిస్తున్నామని, తదుపరి ఆమె ఇచ్చిన ఆదేశాలను పాటిస్తామని డియల్ డిఓ భాస్కర్ రెడ్డి అన్నారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం అయినట్లుగా ఉడుముల చిన్నపరెడ్డి ఫిర్యాదు చేసినట్లు భాస్కర్ రెడ్డి తెలిపారు.

## గ్రంథాలయంలో పరుగు పందెం పోటీలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా శాఖ గ్రంథాలయంలో గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం పరుగు పందెం పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో నీతి కథలు చదివించి, వారిలో దాగివున్న సృజనాత్మక శక్తి వెలికి తీసే క్రమంలో వారికి పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ప్రతిరోజు పిల్లలను గ్రంథాలయానికి పం పిస్తున్న వారి తల్లిదండ్రులకు గ్రంధపాలకుడు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పిల్లలకు స్నాక్స్ పంచిపెట్టారు.

## హర్యానా ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలి



చీరాల, మేజర్‌న్యూస్: దేశంలో నేటికీ దళిత, ముస్లిం మైనారిటీలకు స్వతంత్రం రాలేదని అందుకే నేటికీ ఆయా వర్గాల ప్రజలపై దాడులు జరుగుతున్నాయని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు. హర్యానాలో గో మాంసం తిన్నారని ముస్లిం మైనారిటీలపై దాడి చేసి చంపిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ సోమవారం చీరాల తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహసీల్దారు గోపి కృష్ణకు వినతి పత్రం అందజేశారు. జిలానీ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు దాటిన నేటికీ బలహీన వర్గాలపై దాడులు జరుగుతుంటే అధికారులు పాలకులు చోద్యం చూస్తున్నారని అన్నారు. ఇటీవల పిఠాపురంలో దళితుల గ్రామ బహిష్కరణ ఇప్పుడు హర్యానా రాష్ట్రంలో ఐదుగురు ముస్లిం సోదరులను దాడి చంపి వేశారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భేగ్, రబ్బానీ, రాజు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి హుండీ ఆదాయం రూ.8,69,938లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం హుండీల ఆదాయం 8,69,938 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. సోమవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయశాఖ అధికారి,భైరవకోన ఇఓ డి.వంశీ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో ఇఓ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ సమక్షంలో హుండీల లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా 28-03-2025 నుండి 02-06-2025 వరకు అనగా రెండునెలల అయిదురోజులకు గాను ప్రధాన హుండీల ద్వారా 8,29,479 రూపాయలు, అన్నదానం హుండీల ద్వారా 40,459 రూపాయలు వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిబద్ధత కలిగిన నాయకుడు శ్యామల కాశిరెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలిగిన నాయకుడికి పదవి దక్కడం అభినందనీయమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గానికి చెందిన శ్యామల కాశిరెడ్డి డీసీఎంఎస్ చైర్మన్‌గా సోమవారం ఒంగోలులో బాధ్యతలు చేపట్టిన సందర్భంగా హాజరై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు అవులూరి మురళి, శ్రీనివాసరావు, గుంజి శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## గజమాల అలంకరణలో శ్రీకామాక్షి చంద్రమౌళీశ్వరస్వామి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని అతిపురాతన చరిత్ర కలిగిన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారిని అమ్మవారిని గజమాలలు పూలతో విశేష అలంకరణలు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు శ్రీకృష్ణశర్మ స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు చేసి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అనంతరం శ్రీకామాక్షి అమ్మవారికి కుంకుమార్చన విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేష్ఠమాసం మొదటి సోమవారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామిని దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## 4న వెన్నుపోటు దినం నిర్వహణ హాస్యాస్పదం: అర్వపల్లి



బల్లికురవ, మేజర్‌న్యూస్: ఈ నెల 4వ తేదీని వెన్నుపోటు దినం గా ప్రకటించిన వైసిపి నాయకు లపై అంజనేయులు తీవ్రస్థాయిలో విమర్శించి పత్రిక ప్రకటన విడు దల చేశారు. వైసిపి నేతలు తమ హయాంలో జరిగిన దౌర్జన్యాలు, కుంభకోణాలు, దారుణ హత్యలు, విధ్వంసకర కార్యక లాపాలను ప్రజలకు గుర్తు చేస్తూ బాబాయి గొడ్డలి పోటు దినం సొంత చెల్లిని, తల్లిని గెంటేసిన దినం, అమ్మ మీద కేసు పెట్టిన దినం వంటివి ఎప్పుడు నిర్వహిస్తారో కూడ చెప్పాలని అన్నారు. ప్రజలు జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా ఎలా ప్రకటిస్తారని వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన భారీ కుంభకోణాల నుంచి రాష్ట్ర ప్రజల దృష్టిని మరల్చేందుకే జగన్రెడ్డి ఇలాంటి కుట్రలు చేస్తున్నారని వైసిపి అధినేత జగన్‌కు ఆపార్టీ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని ఆంజనేయులు అన్నారు.

## హాజీపురంలో జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం గ్రామపంచాయతీలోని కొత్త సీతారాంపురం గ్రామంలో జలజీవన్ మిషన్స్ కింద బోరు స్టార్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమంతనపాడు ఎంపీటీసీ వెంకటసుబ్బారెడ్డి, హాజీపురం మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి, హనుమంతనపాడు ఉపసర్పంచ్ కత్తి కిషోర్ హాజీపురం నీటి సంఘం నెంబర్ గాయం సుబ్బయ్య, ఉస్తేల బెంజిమెన్, హాజీపురం ఐటీడీపీ కోఆర్డినేటర్ వినుకొండ కాసింవలి, పొనుగోటి వెంకటసుబ్బయ్య, హాజీపురం గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 4న వైఎస్సార్‌సిపి ‘వెన్నుపోటు దినం’ నిరసన



దోర్నాల, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 4వ తేదీన రాష్ట్ర నిర్వహించ నున్న వెన్నుపోటు దినం సందర్భంగా ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక శివస దనంలో వైఎస్ఆర్ పార్టీ మండల కన్వీనర్ గంట వెంకట రమణారెడ్డి గుమ్మ యల్లేష్, గుండారెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశంలో వెన్నుపోటు దినం పోస్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ఖండిస్తూ ఈ నెల 4న వైయస్సార్‌సీపీ ‘వెన్నుపోటు దినం’ పేరిట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనుంది. వైయ స్సా ర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూదేకుల రసూల్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగర పంచాయతీ అభివృద్ధి నా ధ్యేయం

**సిబ్బంది లంచం తీసుకుంటే నేనే ఏసిబి అధికారులకు పట్టిస్తా**

**హెచ్చరించిన నగర పంచాయతీ కమిషనర్ నారాయణరెడ్డి**

పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ అభివృద్ధి తన ధ్యేయమని నగర పంచాయతీ కమిషనర్ కేవెల్ నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నగర పంచాయతీ సిబ్బంది ఏదైనా ఇబ్బందులు గురి చేస్తే తనకు స్వయంగా తెలియపరచాలని కోరారు. అలాగే నగర పంచాయతీ సిబ్బంది ఏదైనా ఇబ్బందులు గురి చేస్తే, సిబ్బందిని ఏసీబీ అధికారులకు పట్టించేందుకు కూడా వెనుకాడ ఫోన్ అని స్పష్టం చేశారు. పట్టణంలోని ఆక్రము తొలగించి సుందరమైన నగర పంచాయతీని తీర్చిదిద్దడమే తన ధ్యేయమని పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకుని వస్తే ఆ సమస్యలను తాను దగ్గరుండి పరిష్క రిస్తానని హామీ ఇచ్చారు. నగర పంచాయతీలో పారిశుధ్య విషయంలో ప్రజలు తమ శాఖకు సహకరించి స్వచ్ఛ నగర పంచాయతీకి సహకరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నేను ఇక్కడ ఉన్న కమిషనర్.



పొదిలిలో ఆక్రమణలు తొలగింపులో మాత్రం ఎవరి మాట వినను కమిషనర్ నారాయణరెడ్డి.

నా గురించి ఎవరు ఏమి అనుకున్నా సరే పట్టణాన్ని అభివృద్ధి చేసి తీర్థాలు నగర పంచాయతీ కమిషనర్ నారాయణరెడ్డి.

ప్రజలకు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను కలవచ్చు ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటాను కమిషనర్ నారాయణరెడ్డి.

నా స్టైలే వేరు నేను ఇలాగనే ఉంటా కమిషనర్ నారాయణరెడ్డి.

పొదిలి నగర పంచాయతీ ప్రజలు పట్టణ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు తెలియజేసిన నగర పంచాయతీ కమిషనర్ నారాయణరెడ్డి.

## మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ



పొదిలి, మేజర్‌న్యూస్: ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మలేరియా వ్యాధి నియంత్రించేందుకు చేపట్టిన మలేరియా మాసోత్సవంలో భాగంగా సోమవారం పొదిలి అర్బన్ పి ఎస్ సి ఆవరణలో రోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శరత్‌చంద్ర మాట్లాడుతూ మలేరియా వ్యాధి వర్షాకాలంలో వేగంగా వ్యాప్తి చెందుతుందన్నారు. మలేరియా నివారించేందుకు ప్రతి ఒక్కరు మేల్కొని ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురికి నీటి గుంటలు లేకుండా తక్షణమే పూడ్చాలని,చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకూడదని వివరించారు. రాత్రి సమయాల్లో దోమల బారి నుండి తప్పించుకునేందుకు దోమతెరలు వాడాలని సూచించారు వేపాకు పొగ ద్వారా ఇంట్లోనే దోమలు రాకుండా నివారించవచ్చునని తెలిపారు. నిలువ నీరు నిలవకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. మలేరియా ఒక ప్రాణాంతక వ్యాధి అన్నారు. కానీ ఇది పూర్తిగా నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్యశాఖ అందిస్తున్న మార్గదర్శకాలను పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వెన్నుపోటు నిరసన పోస్టర్‌ను ఆవిష్కరించిన ఉడుముల




కొనకనమిట్ట, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు జూన్ నెల 4వ తేదీన జరుగు వెన్నుపోటు నిరసన కార్యక్రమం పోస్టర్ ను మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీ జరిగే నిరసన కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళి కృష్ణ, జేపీటీసీ సభ్యులు అక్కి దాసరి ఏడుకొండలు, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఏలూరి సంజీవ రెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి నాగం ప్రసాద్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కోటపాటి బ్రహ్మారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పాలూరి వెంకటేశ్వర్లు, పాలూరి కాశయ్య, నాయకులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులుగా పలువురు బాధ్యతలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నియామకం సందర్భంగా పదోన్నతి బదిలీలపై వచ్చిన పలువురు ప్రధానోపాధ్యాయులు ఆదివారం భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలోని శీలంవారిపల్లె కె.వి.నరసయ్య లక్ష్మమ్మ హైస్కూలుకు బోడాప్రసాద్, అంబవరం హైస్కూలుకు షేక్ షరీఫ్, డిజిపేట హైస్కూలుకు పఠాన్ మహమ్మద్, అరివేముల హైస్కూలుకు ఒంగోలు వెంకటేశ్వర్లు, నల్లమడుగుల హైస్కూలుకు యస్.చౌడేశ్వరమ్మ,పెదరాజుపాలెం హైస్కూలుకు కేశినేని వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల ఎపిటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, జె.యస్.ఆనంద్ బాబు, కె.చెన్నయ్య, పి.మాలకొండయ్య, కె.రామసుబ్బారావు, బి.చిన్న నారాయణ, గంగాధర్, రంగనాయకులు, యోగి రాములు తదితరులు నూతన ప్రధానోపాధ్యాయులను కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు.




## పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి: సిపిఐ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలో అర్హత కలిగిన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ ఎ.జితేంద్రకుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వము అర్హత కలిగిన పేదలకు నివాస స్థలాలకై పట్టణ ప్రాంతంలో సెంటు, గ్రామ ప్రాంతంలో ఒకటిన్నర సెంట్లు స్థలాలు ఇవ్వటం వల్ల చాలా మంది కొత్త నిర్మాణం చేపట్ట లేకపోయారని, ప్రస్తుత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం ఇస్తామని ఎన్నికలకు ముందు హామీలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీగా వెళ్లి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిద్దలూరు నియోజకవర్గ కార్యదర్శి ధాకాల పుల్లయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఊరు మార్పు జోసెఫ్, ఆర్.యోగయ్య, అబ్దుల్ ఖలీల్ పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన వాడరేవు వాసులు

చీరాలరూరల్, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రమైన బాపట్ల పటేల్‌నగర్‌లో బిజెపి జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంఘటన మంత్రి నూకల మధుకర్‌జీ సమక్షంలో చీరాల మండల అధ్యక్షులు బక్కా మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో చీరాలలోని వాడరేవు తదితర ప్రాంతాల నుండి సుమారు 10కుటుంబాలు బారతీయ జనతా పార్టీలో చేరారు. ఈకార్యక్రమానికి మువ్వల వెంకటరమణరావు, సీనియర్ నాయకులు హేమంత్ కుమార్, కన్వీనర్ అర్వపల్లి కుమార్, ఎస్సీ మోర్చనాయకులు మేడికొండ భరణిరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, కాకుమాను సుబ్బారావు, మండల ఉపాధ్యక్షులు రాజేష్‌వైష్ణవ్, మండలప్రధానకార్యదర్శి తడవర్తి రఘునాథ్ పాల్గొన్నారు.



## జేఈఈ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 33వ ర్యాంక్ సాధించిన వెంకటసాయిచక్రి



పొదిలి, మేజర్‌న్యూస్: జేఈఈ అడ్వాన్స్ 2025 ఓపెన్ క్యాటగిరిలో ఆల్ ఇండియా 33వ ర్యాంకును పొదిలి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమిశెట్టి శ్రీదేవి కుమారుడు వెంకట సాయి చక్రి సాధించారు. జేఈఈ అడ్వాన్స్ 2025 ఓపెన్ క్యాటగిరిలో ఆల్ ఇండియా స్థాయిలో 33వ ర్యాంకు సాధించిన వెంకట సాయి చక్రిని కుటుంబ సభ్యులతో పాటు, ఆర్యవైశ్య సంఘం నాయకులు, టిడిపి నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ర్యాంకులు సాధించాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ఇంజనీరింగ్ విద్యకు పునాది వేసుకోండి



పొదిలి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు స్థానికంగానే పునాదులు వేసుకోవాలని ఎస్విఐ టి కంప్యూటర్ ఇనిస్ట్యూట్ సంస్థ డైరెక్టర్ జక్కం రేణుకరెడ్డి తెలిపారు. స్థానిక విశ్వనాథ పురం లోని సబ్ స్టేషన్ రోడ్డు రోడ్‌లో గల ఎస్విఐటి కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లో ఇంజనీరింగ్, నీట్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కోర్సును బుధవారం నుండి ప్రారంభించబడుతుందని జరుగుతుందని తెలిపారు.ఎటువంటి కంప్యూటర్ కోర్సు లను నేర్చుకోవాలంటె దూరప్రాంతలకు వెళ్లి అధిక ఫీజు చెల్లించి నేర్చుకోవాల్సిన పనిలేదని, ఇపుడు మన ప్రాంతంలోనే తక్కువ ఫీజుతో ఎస్విఐటి సంస్థ అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కోర్సు సాఫ్ట్ వేర్ రంగంలో ఎంతో ఉపయోగపడే విధంగా రూపొందించినట్టు కోర్సు కో ఆర్డినేటర్ బి. వెంకటేశ్వర రెడ్డి తెలియచేశారు.

## వెన్నుపోటు నిరసన గోడపత్రాన్ని ఆవిష్కరించిన సానికొమ్ము



పొదిలి, మేజర్ న్యూస్: వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు జూన్ 4న జరగబోవు వెన్నుపోటు కార్యక్రమ గోడపత్రాన్ని సోమవారం సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ వింగ్ సెక్రటరీ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పిలుపుమేరకు మార్కాపురం ఇన్చార్జ్ అన్న రాంబాబు నాయకత్వంలో జూన్ 4వ తారీఖున జరగబోవు నిరసన కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, జి శ్రీనివాసులు, కొత్త పులి బ్రహ్మారెడ్డి, అంబాపురం నారాయణరెడ్డి, పేరం గోవిందరెడ్డి, పులి గోర్ల శ్రీనివాస్ యాదవ్, రాముల వీడు శ్రీనివాసరెడ్డి, ముల్లా జాకీర్, షేక్ రబ్బాని, వర్షం ఫిరోజ్ పాల్గొన్నారు.

## ఎస్ఐ రాజ్‌కుమార్ విఆర్‌కు బదిలీ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: కొనకొనమిట్ల ఎస్సై రాజ్ కుమార్ సోమవారం విఆర్‌కు బదిలీ అయ్యారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయకపోవడం, రికార్డులు సరిగా లేకపోవడం, పోలీస్ స్టేషన్ కు వివిధ సమస్యలపై వచ్చేవారికి అందుబాటులో లేకుండా ఉండడం వంటి వివిధ ఆరోపణల నేపథ్యంలో విఆర్ కు ఆయన బదిలీ అయ్యారు.

## నేడు, రేపు ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి నేడు, రేపు ఒంగోలులో పర్యటించను న్నారు. మాగుంట పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భనవం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. సాయంత్రం 5గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందు బాటులో ఉంటారు. 6 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమా లలో పాల్గొంటారు. 7 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 4వ తేదీన ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10.30 గంటలకు ఒంగోలులో స్థానిక కార్యక్రమాలలో పాల్గొంటారు. 1 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాల యంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం 5.30 ఒంగోలులో స్థానిక కార్యక్రమా లలో పాల్గొంటారు. సాయంత్రం 7 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## ప్రజల ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

### ఎస్పీ ఏఆర్ దామోదర్

### జిల్లా పోలీసు 'మీకోసం'కు 79 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పోలీసు అధికారు లను ఆదేశించారు. సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 79 ఫిర్యాదులు అందాయి. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో వారి సమస్యలను ధైర్యంగా పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. అధికారులు ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్ర మంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, జాబ్ మోసాలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి వినయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై అధికారులు సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి పిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మహిళ డిఎస్పీ రమణ కుమార్, సిసియస్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలపై నిర్లక్ష్యం తగదు

### నిర్ణీత గడువులో సమస్యలను పరిష్కరించాలి

### 'మీ కోసం'లో అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: గ్రీవెన్స్ ఆర్జీల పరిష్కా రంలో నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం సహించబోనని జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటే ఊరుకోబోనని అధికారులను హెచ్చరించారు. వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన 'మీ కోసం' కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వచ్చే ఆర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టరు ఆదేశించారు. 'మీ కోసం' కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్ర మాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమా ధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేసారు. వచ్చిన ఆర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్‌లో వచ్చిన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్రస్థాయిలో పరిష్కరించలేని అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు శ్రీధర్, కుమార్, జాన్సన్, డిప్యూటి కలెక్టర్ పార్ధసారధి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో క్యాన్సర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

### 'మీకోసం'లో జేసికి బిల్లా చెన్నయ్య వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని రిమ్స్ వైద్యశాలలలో క్యాన్సర్ బాధితుల కోసం క్యాన్సర్ విభాగాన్ని ఏర్పాటు చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య కోరారు. సోమవారం ప్రకాశం భవనంలో మీకోసంలో జిల్లా సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణని కలిసి వినతి పత్రం అందజేశారు. రిమ్స్ వైద్యశాలలో క్యాన్సర్ విభాగం ఎంత అవసరమో జిల్లా సంయుక్త కలెక్టర్‌కు వివరించారు. తప్పని సరిగా తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జేసిని చెన్నయ్య కోరారు.

## జేఈఈలో బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులకు జాతీయ ర్యాంకులు



కందుకూరు రూరల్, మేజర్‌న్యూస్: సోమవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ - 2025 పరీక్ష ఫలితాలలో జాతీయస్థాయిలో కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి & మెడికల్ అకాడమీ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబరిచారు. అత్యుత్తమంగా పి.అశోక్ (1276), షేక్ జబీర్ సుల్తాన్ (2218), ఎ.విష్ణుప్రియ (2274),బి.హర్షిత (5765)లు ఆల్‌ఇండియా ర్యాంకులు సాధిం చారు. ఈసందర్భంగా బి.ఆర్‌ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు ఉన్నతమైన విలువలతో కూడిన విద్య ను అందించేందుకు ఎల్లపుడూ కృషి చేస్తామని,అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ ఇస్తూ ఐఐటీలో సీట్లు సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని బి.ఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ అబ్బూరి వెంకటేశ్వర్లు, షాహుల్ హమీద్,ఇర్ఫాన్,పొన్నగంటి వెంకటరావు, తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాల కార్మిక రహిత జిల్లాగా బాపట్ల జిల్లాను రూపొందించాలి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాల కార్మికులు లేని బాపట్ల జిల్లా నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ నెల 30వ తేదీ వరకు జరిగే ప్రత్యేక తనిఖీలలో డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ టీంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు పాల్గొని, బాల కార్మికులను గుర్తించి, బాలలను పనిలో నియమించుకున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధా మాధవి తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి పురుషోత్తమరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించుటకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా బాపట్ల జిల్లాను నిలుపుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఫార్డ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ కొమరాబత్తిన రవి ప్రదీప్, కోఆర్డినేటర్ బడుగు కిషోర్, నాగరాజు, సఖి వన్ స్టాప్ మేనేజర్ ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ (సిఫార్డ్) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.

# అర్హులందరికి ఇంటి స్థలం ఇవ్వాలి: ఈశ్వరయ్య

### తహసీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆందోళన, వినతి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా నగరంలో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తానన్న మాటలు నిలబెట్టుకోవాలని రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ కోటమి ప్రభుత్వం ఏర్పడి పది మాసాల అయిన ప్రజల సంక్షేమ మర్చిపోయి బడా కార్పోరేటర్లకు అణువుగా వారి ఖజానాలు నింపే విధంగా పరిపాలన సాగిస్తున్నాడని అమ్మ ఒడి,తల్లికి వందనం వితంతు, ఒంటరి మహిళ పెన్షన్లు, మహిళలకు ఉచితబస్సు, మహిళకు 1500, ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, రైతుకు పెట్టుబడి సహాయం 20వేలు వంటి సూపర్ 6పథకాలను వెంటనే అమలుపరిచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యం. యల్.నారాయణ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పేదో వాడి ఇంటి కల కలగానే మిగిలిపోయిందన్నారు.జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. వెంకట్రావు, జిల్లా కార్యవర్గం సభ్యులు ఆర్. రామకృష్ణ, యం. విజయ, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ శ్రీనివాసరావు. ఎంఏ సలార్. నూనె మోహన్ రావు, శాఖ కార్యదర్శులు అంకయ్య, పోలమ్మ, గోపి, వసంత, మావుళ్ళమ్మ, వెంకటరమణ, వివిధ కాలని వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కే.బిట్రగుంట ఎస్టీకాలనీలో రెండు తులాల బంగారం, రూ.36 వేలు నగదు చోరీ


జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలం పరిధి లోని కే.బిట్రగుంట గ్రామం ఎస్టీ కాలనీలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుడంగులు కాలనీలో నివాసం ఉంటున్న వల్లేపు అంజమ్మ తన ఇంట్లో ప్రవేశించి బీరువా తాళాలు పగలగొట్టి అందులో ఉన్న రెండు తులాల బంగారం, రూ. 36వేలు నగదును చోరీ చేసినట్టు బాధితురాలు అంజమ్మ జరుగుమల్లి పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేసింది. సద రించిన ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# పేదలకు నివాస స్థలాలివ్వాలి: సిపిఐ, కాంగ్రెస్ డిమాండ్




మార్కాపురం, మేజర్‌న్యూస్:అర్హులైన పేదలందరికీ నివాస స్థలాలు మంజూరు చేయాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికీ పాలకవర్గాలు స్పందించకపోవడం దారుణమని, కావున ఇప్పటికైనా స్థలాలు మంజూరు చేయాలని నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కె కాశిం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాసరయ్య మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అర్హులందరికీ ఎలాంటి పక్షపాతం లేకుండా నివాస స్థలాలు మంజూరు చేస్తామని ప్రకటించిన ఎన్డీఏ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా నేటికీ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని విమర్శించారు. పట్టణంలో వేలాది మంది కార్మికులు నివాసాలు లేక మరోవైపు వేలకు వేలు అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాసరయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశిం మాట్లాడుతూ నివాస స్థలాల కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు. పట్టణంలో రెండు సెంట్లు, రూరల్ ఏరియాలో మూడు సెంట్లు చొప్పున నివాస స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో మరోవైపు చాలిచాలని వేతనాలతో కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశిం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుసేన్, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ నాగర్‌వలి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు రెహనా భాను, సీపీఐ నాయకులు దుప్పట్ల కాశయ్య, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షులు ఎస్ కె.నాగూరువలి, ఏఐటీయూసీ నాయకులు కేశవరావులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




కనిగిరి ,మేజర్ న్యూస్ :సి ఎస్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరం 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఉత్సాహంగా జరిగింది. ముందుగా సరస్వతీ విగ్రహానికి పూలమాల వేశారు.ఈ సంధర్భంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా పలకరించుకుంటూ తాము చదువుకొనే రోజుల్లోని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు .ఒకరినొకరు యోగక్షేమాలు గురుంచి అడిగి తెలుసుకున్నారు .ఉపాధ్యాయులు జె గోవిందయ్య ,వీరాంజనేయులు ,హరిబాబు ,జె ఎస్ ఆనంద్ బాబు, రామశాస్త్రి, ఎన్.వెంకట్రామయ్యలను శాలువాలు పూలమాలలతో సత్కరించారు. ఈ సంధర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆర్థికంగా స్థిరపడిన వారు తాము చదువుకున్న పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు .విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మరచి పోకుండా ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించి సన్మానించడం ఆనంద దాయకమన్నారు.పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను బాగా చూసుకోవాలన్నారు. అప్పుడప్పుడు ఉపాధ్యాయులను ఫోన్ ద్వారా లేదా వ్యక్తిగతంగా పలకరిస్తే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రధమ శ్రేణిలో నిలిచిన భవనాశి వంశీ కుమార్తె సహస్ర లక్ష్మికి 5 వేలు ప్రోత్సాహక నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తిరుమలశెట్టి సిద్దూ, దర్శి సత్యనారాయణ, ఎస్ విరజ్జాబ్ భాష, వల్లపు శెట్టి సతీష్, గువ్వల ధనుంజయ, అడివిరెడ్డి, ముప్పాళ సునీల్, ఖాజ, చావ రమణయ్య, కొమ్మినేని శారద, బత్తుల నాగలక్ష్మి, గణపా సునీత, దర్శి సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లితో హ్యాపీనా? షాకింగ్ నిజం చెప్పిన తాజా సర్వే



పెళ్లి అన్నంతనే బోలెడన్ని జోకులు వినిపిస్తాయి. పెళ్లి ఫిక్స్ అయ్యిందనే మాట నోటి నుంచి వచ్చినంతనే.. అయ్యో స్వేచ్ఛ మిస్ అయినట్లేనంటూ తరచూ కామెంట్లు వినిపిస్తుంటాయి. నిజంగానే పెళ్లితో అంత ఇబ్బందే అయితే.. ప్రపంచవ్యాప్తంగా పెళ్లిళ్లు ఎందుకు చేసుకుంటారన్న ప్రశ్నకు సమాధానం లభించదు.ఈ విషయం ఇలా ఉంటే.. కొన్నేళ్ల క్రితం దాదాపు 22 ఏళ్ల క్రితం (1988లో) ఒక రీసెర్చ్ చేశారు. పదిహేడు దేశాల్లో పెళ్లి చేసుకున్నోళ్లతో మాట్లాడారు. ఆ సందర్భంగా వారు చెప్పిందేమంటే.. పెళ్లి కాని వారితో పోలిస్తే.. పెళ్లి చేసుకున్నోళ్లంతా మూడు.. నాలుగు రెట్లు ఆనందంగా ఉంటారని తేల్చారు. ఈ కారణంతోనే వద్దన్నా.. పెళ్లి చేసుకుంటారని చెప్పేశారు. మరి.. గడిచిన రెండు దశాబ్దాల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా పెళ్లికి సంబంధించి వచ్చిన మార్పు ఏమైనా ఉందా? పెళ్లితోనే సంతోషమా? అన్నదెంత నిజమన్న అంశంపై తాజాగా మిచిగాన్ వర్సిటీలోని పరిశోధకులకు ఒక సందేహం వచ్చింది. దీంతో వారో అధ్యయనం స్టార్ట్ చేశారు. తాజాగా దానికి సంబంధించిన ఫలితాల్ని వెల్లడించారు. తమ అధ్యయనంలో భాగంగా ఏడున్నర వేల మందితో మాట్లాడారు. 16 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వరకు ఉన్న వారిని మొత్తం మూడు గ్రూపులుగా స్టడీ చేశారు. ఏ ఏజ్ వారు ఎంత ఆనందంగా ఉండటం కూడా స్టడీలో భాగం. అంచనాలకు భిన్నంగా ఈ స్టడీలో షాకింగ్ నిజాలు బయటకు వచ్చాయి. సింగిల్ గా ఉన్నా.. పెళ్లి చేసుకున్నా..మిక్సెడ్ రిలేషన్ షిప్ లో ఉన్నోళ్లు.. ఇలా అందరి ఆనందంలోనూ పెద్దగా తేడా లేవని తేల్చారు. సంతోషానికి పెళ్లికి మధ్య లింకు లేదన్నట్లుగా తేల్చేశారు. సంసారంలో ఎన్ని కష్టాలు ఉన్నా హ్యాపీగా బతికేసేటోళ్లు ఉన్నారని.. సింగిల్ గా ఉన్నోళ్లే కాదు.. పెళ్లి.. పిల్లలతో ఉన్నోళ్లు కూడా సంతోషంగా ఉన్నట్లు గుర్తించారు. ఒకరు ఆనందంగా ఉన్నారంటే వారికి పెళ్లి అయ్యిందా? లేదా? అన్నది పెద్ద పాయింట్ కాదని చెప్పారు. మొత్తంగా ఎవరు ఎలా ఉన్నా హ్యాపీగా ఉండొచ్చు. సంతోషంగా ఉండటం అన్నది వారి మైండ్ సెట్ అన్నది తాజా సర్వే తేల్చిన అంశంగా చెబుతున్నారు.

## 4న వెన్నుపోటు దినం విజయవంతం చేయండి




పామూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ జూన్ 4న కనిగిరిలో వెన్నుపోటు దినం నిర్వహించనుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పామూరు మండల వైసీపీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి పిలుపునిచ్చారు. కనిగిరి నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాలతో పామూరులో పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశం జరిపి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంగసాని లక్ష్మి మాట్లాడుతూ వైఎస్ జగన్ హయాంలో పేదలకు నేరుగా లబ్ధి చేకూరేలా రూ. 2.70 లక్షల కోట్లను ఖాతాల్లోకి జమ చేశారు. కానీ కూటమి ఏడాది కాలంగా ఒక్క హామీ అమలు చేయలేదు. ఇదే నిజమైన వెన్నుపోటు అన్నారు. ప్రజలంతా బుధవారం కనిగిరికి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు చప్పిడి సుబ్బయ్య, గట్ల విజయభాస్కర్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, మిరియం రామారావు, అంబటి కొండారెడ్డి పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సిపిఐ ధర్నా




సంతమాగులూరు మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలలో భాగంగా పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని మండల సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ధర్నా చేసి తాసిల్దార్ కే రవి బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం చెప్పినట్లు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి మల్లెల ఏసోబు సహాయ కార్యదర్శి ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి లేకున్నా తింటున్నారా? డేంజరే



టైమ్ పాస్ కోసం ఆకలేయక పోయినా తింటున్నారా.? సరదాగా స్నేహితులతో కలిసి విందు వినోదాల్లో మునిగి తేలుతున్నారా.? అయితే మీకు రోగాలు ఖాయమని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. సాధారణంగా ఆకలిగా లేనప్పుడు తినే తిండి అనారోగ్యం కలిగిస్తుం దని వైద్యులు తెలిపారు. ఆహారం తీసుకున్నప్పుడు గ్లూకోజ్ స్థాయిలను పరిశీలించడంతో ఈ విషయం వెల్లడైందని తెలిపారు. ఆకలి లేనప్పుడు సరదాగా తినే తిండి అనారోగ్యం పాలు చేస్తోందని వైద్యులు తెలిపారు. అలాగే రోజుకు మూడు పూటలు మాత్రమే ఆహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అల్పాహారం భోజనం రాత్రిపూట తప్పనిసరిగా ఆహారం తీసుకోవాలి. అదీ ఆకలి కలిగినప్పుడే తీసుకోవాలి. అదీ ఇంటి భోజనానికి ప్రాధాన్యం ఇవ్వాలి. స్నాక్స్ గా కుకీస్ క్యాండీ బార్స్ ఐస్ క్రీమ్స్ చిప్స్ తీసుకోకూడదు. ఆహారం తీసుకున్న తర్వాత 10 నుంచి 15 నిమిషాలు అలా కలియతిరిగాలి. సాయంత్రం పూట సరదాగా ఎవరితోనైనా సన్నిహితులతో మాట్లాడాలి. అప్పుడప్పుడు సంగీతం వినడం ఆడుకోవడం.. పిల్లలతో గడపడం ద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తవు. అలాగే ఉద్వేగానికి లోనైనప్పుడు ఆహారం తీసుకోకూడదు. కోపంగా ఉంటే పది నిమిషాల తర్వాత కోపాన్ని నియంత్రించుకున్నాకే ఆహారం తీసుకోవాలి. అలా కాకుండా ఒత్తిడిలో అధిక ఆహారం తీసుకుంటే బరువు పెరిగి లావు అయిపోతారని వైద్యులు సూచిస్తున్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రజలలో అవగాహన కల్పించి క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతను కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో క్షయ నిర్మూలనకు సంబంధించిన గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. సందర్భంగా కలెక్టర్ మురళి మాట్లాడుతూ క్షయ వ్యాధిపై నెల రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు జిల్లాలో ఉంటాయన్నారు. అను మానం ఉన్న వారంతా పరీక్షలు చేయించుకో వచ్చన్నారు. అదే క్రమంలో మలేరియా నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. ప్రస్తుతం కోవిడ్ కేసులు బాపట్ల జిల్లాలో నమోదు కాలేదన్నారు. అయినప్పటికీ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి.గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 'వెన్నుపోటు పోస్టర్' ఆవిష్కరణ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 4వ తేదిన దర్శిలో జరుగు వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి సొసైటీ మాజీ అధ్యక్షుడు పులి ప్రసాద్ రెడ్డి, మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, పి.దేవదానం, పులి రమణారెడ్డి, సంగు కొండారెడ్డి, కొరపాటి శరత్, సర్పంచ్ వలి, వెంకట్రామిరెడ్డి, ఎంపిటిసి ప్రభుదాసు, గుడా గోపాల్ రెడ్డి, బి.నాగమల్లేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పడకేసిన పారిశుద్ధ్యం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో పారిశుద్ధ్య నిర్వాహణ పట్టించుకోకుండా రహదారుల వెంబడి చెత్తాచెదారం నిండి ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్న స్థానిక పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహించడంపై పట్టణ ప్రజలు పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. గతవారం రోజులుగా వీధుల్లో చెత్తాచెదారం నిలిచి రహదారులు అపరిశుభ్రంగా ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు అంతేకాకుండా సిఎస్ పురం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి భారీగా జరిగే రాచూరి పెద్దమ్మతల్లి తిరుణాళ్ళ ఉత్సవాలు ఈనెల 5వతేదీ వరకు అత్యంత వైభవంగా జరుగుతున్నందున పట్టణానికి చెందిన ఇతర ప్రాంతాల్లో ఉంటున్న పలువురు వచ్చినందున రహదారులు జనసందడి నెలకొనగా చెత్తాచెదారం నిల్వలు ఉన్నందున పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వెంటనే పంచాయతీ అధికారులు పారిశుద్ధ్య నిర్వాహణ చేపట్టి రహదారులు, కాలువలు శుభ్రం చేయాలని పట్టణప్రజలు కోరుతున్నారు.

## సచివాలయ సిబ్బందికి ముగిసిన యోగా శిక్షణ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శారీరక,మానసిక సమస్యల పరిష్కారానికి యోగాసనాల అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం పెనుమెత్స కోటంరాజు ఎస్టేట్ లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని సచివాలయ సిబ్బందికి ఇస్తున్న యోగా శిక్షణ కార్యక్రమం ముగిసింది.ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 5 రోజులుగా సచివాలయ సిబ్బంది తాము నేర్చుకున్న యోగాను గ్రామాలలోని ప్రజలు నేర్పి అందరూ ఆరోగ్యవంతులు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.దీనికోసం ఈ రోజు నుంచి 18 వరకు ఆయా గ్రామాలలో గ్రామ ప్రజలకు యోగా శిక్షణ ఉంటుందన్నారు.ఈ నెల 21 న ప్రపంచ వ్యాప్తంగా యోగా ప్రదర్శనలు ఉంటాయన్నారు.పీలోమాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ సిద్దార్ధ,బుద్దాం యునాని వైద్యురాలురెహనా, శైలజ,శ్రీకాంత్ ,సుబ్రహ్మణ్యం, పుష్పలత,దీప్తి ,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు కుటుంబానికి ఆర్థిక సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలిలో పడమర యాదవ పాలెంకు చెందిన వల్లు వెంకటేశ్వర్లు మరణించారు. పేరలి నరసయ్య మరియు తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి గారి సహాయ సహకారంతో గ్రామస్తులు కాగిత విజయరాజు,ఎం.తిరుపతయ్య,బాబావలి, మస్తాన్, చంద్రం,నాగరాజు,కనగాల సుభానిలు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు మట్టి ఖర్చులకు అందించడం జరిగింది. డాక్టర్ బాల కృష్ణ మూర్తి గారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు స్థలాలు ఇవ్వాలి




బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో బాపట్ల తాహసిల్దార్ కార్యాలయం వద్ద అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు ఇళ్ల స్థలం, ఇల్లు నిర్మించుకునే వారికి 500000, సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని ధర్నా చేసి అనంతరం మండల అధికారులకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, ఇళ్లస్థలాల అర్జీదా రులు,సిపిఐ పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరి గింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, సిపిఐ బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ జెల్డి రత్నకుమారి, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, లబ్ధిదారులు మామిడి బత్తుల కనకదుర్గ,సునీత, మామిడి బత్తుల ప్రసన్న, యక్కటి కృష్ణవేణి, నర్మద, పార్వతీ, ఎల్లమ్మ, అన్నపూర్ణ, తిరుమల అలివేలు, పెడగంటి చిన్న అలివేలు, సతీష, యేసు రత్నం, ఫణి,అంజి తదితర లబ్ధిదారులు చంటి పిల్లలతో పాల్గొన్నారు.

## 4న 'వెన్నుపోటు దినం' జయప్రదం చేయాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా చేపట్టిన ఈనెల నాలుగో తేదీన వెన్నుపోటు దినం కార్యక్రమంతో పాటు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్టు ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసి మెలిసి చేపట్టాలని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నిక శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం జరుగుమల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విగ్రహం వద్ద కరపత్రాలతో నిరసన కార్యక్ర మం చేపట్టినట్టు ఆయన ఈ సందర్భం గా తెలిపారు. చంద్రబాబు చేసిన మోసాలు అరాచ కాలు అన్యాయాలపై ఈ వెన్నుపోటు దినము రోజు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్ర మంలో మాజీ మండల అధ్యక్షుడు బత్తిన మదన్ మనోహర్, జరుగు మల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయ కుడు డి.అనిల్ కుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కే పున్నారావు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సిపిఐ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపుమేరకు అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రామంలో మూడు సెంటు లేదా రెండు సెంట్లు ఇచ్చి వాళ్లకు గృహ నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం కల్పించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కొండేపి నియోజకవర్గ సహాయ కార్యదర్శి గద్దల బాలకోటయ్య పేర్కొన్నారు. సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా తింటున్నారా సరిపోదు నేను అధికారం వస్తే మూడు సెంట్లు స్థలం ఇస్తాను గృహ నిర్మాణం కొరకు వాళ్లు ఇచ్చేటటువంటి లక్ష 80 వేల రూపాయలు సరిపోవు నేను అధికారంలోకి వస్తే నాలుగు లక్షల ఇస్తానని ఆయన చెప్పడం జరిగిందన్నారు. అయ్యా మాకు నాలుగు లక్షలు సరిపోవు ఇంకొక లక్ష అదనంగా కలిపి ఐదు లక్షలు ఇవ్వాలని మేము ఈ సందర్భంగా కోరుతున్నాం అన్నారు. మూడు సెంట్లు స్థలం ఇచ్చిన గృహ నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయల ఇవ్వాలని ఈ సం దర్భంగా డిమాండ్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గుంటూరు ప్రసాదు ఇత్తడి మనోజ్ కుమార్, బాలకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రదాత దుగ్గిరాల గోపాలకృష్ణయ్య: సిఐ రాంబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: చీరాల– పేరాల పన్నుల నిరాకరణ ఉద్యమంలో వెనుకడుగు వేయకుండా పోరాడిన స్ఫూర్తి ప్రదాత దుగ్గిరాల గోపాలకృష్ణయ్య అని బాపట్ల ఒన్ టౌన్ సీఐ రాంబాబు అన్నారు. స్వతంత్ర సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య జయంతిని పురస్కరించుకొని బాపట్ల పట్టణంలో నిర్వహించిన వేడుకలలో సిఐ రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం గోపాలకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ బ్రిటిష్ విధించిన పన్నులకు వ్యతిరేకంగా పేద వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప ఉద్యమకారుడు గోపాలకృష్ణయ్య అని కొనియాడారు. గాంధీజీ మహాత్ముడు చీరాల వచ్చి దుగ్గిరాల చేపట్టిన ఉద్యమాన్ని అభినందించాడంటే గోపాలకృష్ణయ్య పోరాటం ఎటువంటిదో అర్థం చేసుకోవాలని గుర్తు చేశారు. ఇటువంటి మహోన్నతమైన వ్యక్తులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంద న్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలకు, సిబ్బంది పాల్గొన్నారు.

## జయభారత్ రెడ్డిని అభినందించిన కోన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వైసిపి పార్టీ యువతను ప్రోత్సహిస్తుందని మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు.కర్లపాలెంకు చెందిన డి.జయభారత్ రెడ్డి ని వైసిపి పార్టీ యువజన విభాగం కార్యదర్శిగా నియమించడంతో జయభారత్ రెడ్డి పార్టీ నాయకులతో వెళ్లి కోన రఘుపతిని మర్యాదపూర్వకంగా బాపట్లలో కలిశారు.ఈ సందర్భంగా జయ భారత్ రెడ్డిని అభినందిస్తూ రఘుపతి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ డి.సీతారామిరెడ్డి,చల్లా రామయ్య,సాగర్,నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 4న డిఎస్సీ ఎస్‌జిటి మోడల్ గ్రాండ్ టెస్ట్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని పిఆర్‌టియు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో డిఎస్సీ 2025కు ప్రిపేర్ అవుతున్న జిల్లా అభ్యర్థులకు మోడల్ గ్రాండ్ టెస్ట్‌ను ప్రకాశం జిల్లా పిఆర్‌టియు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేది శ్రీవిఆస్ కోచింగ్ సెంటర్, అంజయ్య రోడ్డు నందు ఉదయం 9గంటల నుండి 11.30గంటల వరకు నిర్వహించబడును. పూర్తి వివరాలకు పులి శ్రీనివాసరావు 9440209155, బీసా బత్తిన శ్రీనివాసరావు 9010106426ను సంప్రదించాలన్నారు.